

వంద శాతం వసూళ్లే లక్ష్యం

- పన్ను వసూళ్లపై గ్రామపంచాయతీల ప్రత్యేక దృష్టి
- లక్ష్యం రూ.5.48 కోట్లు
- ఇప్పటి వరకు 72.98 శాతం పన్ను వసూళ్లు
- మిగిలింది 17రోజులే



ఆసిఫాబాద్, మార్చి 13: గ్రామ పంచా యతీలకు ప్రధాన ఆదాయ వనరులైన ఇంటి పన్ను వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను వసూళ్లపై జిల్లా ఉన్నతాధికారులు గ్రామ పంచాయతీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో రూ.5.48కోట్ల పన్నుల వసూళ్ల లక్ష్యం ఉండగా ఇప్పటివరకు రూ.4కోట్లు వసూలు చేశారు. ఇంకా 17 రోజుల గడువు ఉండడం తో అధికారులు పన్నుల వసూళ్లను ముమ్మరం చేస్తున్నారు. నెలాఖరు వరకు వందశాతం లక్ష్యం పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.



పన్నులను వసూళ్లు చేస్తున్న గ్రామ పంచాయతీ అధికారులు (ఫైల్)

లక్ష్యం రూ.5.48 కోట్లు..

జిల్లాలో 15మండలాల పరిధిలో 335గ్రామ పంచాయతీలున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ మున్సిపాలిటీగా మారింది. వీటిలో గతేడాది పన్నుల బకాయిలు రూ.25.60లక్షలు ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సబంధించిన రూ.5.23లక్షలు ఉంది. మొత్తం జిల్లాలో రూ.5.48 కోట్లు పన్నులను వసూలు చేయాల్సి ఉంది. దీంతో గ్రామాల్లో పన్నుల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.4 కోట్ల మేరకు పన్నులను వసూలు చేశారు. ఇంకా 17రోజుల సమయం మాత్రమే ఉండడంతో వసూళ్లపై గ్రామ పంచాయతీ అధికారులు సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ పన్నులను వసూలు చేస్తున్నారు. నెలాఖరు వరకు మిగిలిన రూ.1.48 కోట్లు వసూలు చేసేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. ఈ ఏడాది వందశాతం పన్నులను వసూలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు.

మండలాల వారీగా పరిశీలిస్తే..

మండలం	లక్ష్యం (లక్షల్లో)	వసూలు చేయాల్సింది (లక్షల్లో)	పూర్తైన శాతం
ఆసిఫాబాద్	140.64	47.53	66.20
బెజ్జూరు	18.96	0.20	98.93
చింతలమానేపల్లి	17.87	0.17	99.05
దహెగాం	18.29	6.49	64.54
జైనూరు	33.84	7.23	78.63
కాగజ్‌నగర్	55.64	10.25	81.52
కెరమెరి	22.93	0.73	96.82
కౌటాల	43.08	10.33	76.02
లింగాపూర్	9.43	1.30	86.20
పెంచికలపేట	10.64	2.85	73.23
రెబ్బెన	32.99	7.08	78.54
సిర్పూర్(టి)	25.78	3.17	87.70
సిర్పూర్(యూ)	0.90	0.07	92.22
తిర్యాణి	29.16	8.45	71.02
వాంకిడి	89.18	42.60	52.32
మొత్తం	549.34	148.45	72.98

వంద శాతం వసూళ్లే లక్ష్యం పెట్టుకున్నాం..: భిక్షపతిగౌడ్, డీపీవో



గ్రామ పంచాయతీల్లో వందశాతం పన్నులు వసూళ్లు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. జిల్లాలో రూ.5.48కోట్ల పన్నుల వసూళ్ల లక్ష్యంగా ఉండగా ఇప్పటి వరకు 72.98శాతం వసూలు అయ్యాయి. నెలాఖరులోగా వందశాతం వసూలు చేసేలా సిబ్బందికి దిశా నిర్దేశం చేశాం. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పన్నులను చెల్లించాలి. తద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యమవుతుంది.

అవినీతి, అక్రమాలను అరికట్టాలి

- నాగ్‌పూర్ ఐజీ చెర్రింగ్ డోర్జే

ఆసిఫాబాద్, మార్చి 13: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దుల ద్వారా జరిగే అవినీతి అక్రమాలను అరికట్టాలని నాగపూర్ ఐజీ చెర్రింగ్ డోర్జే అన్నారు. బుధవారం చంద్రాపూర్ జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అంతర్రాష్ట్ర సరిహద్దుల మధ్య భద్రత చర్యల గురించి జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా, ఆదిలాబాద్ ఎస్పీ గౌస్‌ఆలం, చంద్రాపూర్ ఎస్పీ సుదర్శన్, చంద్రాపూర్ కలెక్టర్ వినయ్‌గౌద్వ, యావత్‌మాల్ జిల్లా ఎస్పీ వపన్‌దన్‌సూద్, జిల్లా అదనపుకలెక్టర్ వేణులో కలిసి సమావేశం నిర్వహించారు. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, చంద్రాపూర్, యువత్మల్ జిల్లాల ఉన్నతాధికారుల ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు కొద్దిరోజుల్లో ఉన్నందున సరిహద్దుల వద్ద భద్రత చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రాపర్టీ దొంగతనాలకు సంబంధించిన కేసులు, ఇతర నేరాలు చేసే ముఠాలను పట్టుకోవడం, ఇతర కేసులను సత్వరం పరిష్కరించు కోవడంలో సహకరించుకోవాలన్నారు. ఆసిఫాబాద్, చంద్రాపూర్ జిల్లాలో భద్రత చర్యలను ఎస్పీలు ఇరువురు ఒకరికొకరు చర్చించారు. కార్యక్రమంలో డీఎస్పీ సదయ్య, సీఐలు రాణా ప్రతాప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశమైన ఇరు రాష్ట్రాల పోలీసు అధికారులు

ఎస్పీని కలిసిన ఏఎస్పీ



ఎస్పీ సురేష్‌కుమార్‌ను బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పీ ఆర్‌ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసిమొక్కను అందజేశారు.

- ఆసిఫాబాద్

అణగారిన వర్గాల అభివృద్ధికి సూరజ్ పోర్టల్



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, కార్మికులు

ఆసిఫాబాద్, మార్చి 13: దేశంలో అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించేందుకు ప్రధాన మంత్రి సూరజ్ పోర్టల్‌ను వర్చువల్ విధానం ద్వారా బుధవారం ప్రారంభించారని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా గిరిజనఅభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా షెడ్యూల్డ్‌కులాల సంక్షేమాధికారి సజీవన్, లీడ్‌డిస్ట్రిక్‌మేనేజర్ హనుమంతరావు, మెప్మా పీడీ మోతీరాం, యూనియన్ బ్యాంకు నోడల్ అధికారి తివారి, నాబార్డు డీడీ వీరభద్రరావుతో కలిసి జ్యోతిప్రజ్వలన చేవారు. ఈ సందర్భంగా వర్చువల్ విధానం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ సూరజ్ పోర్టల్‌ను ప్రారంభించి తన సందేశాన్ని అందించారు. అనంతరం అదనపుకలెక్టర్ మాట్లాడుతూ దళిత, గిరిజన, వెనకబడిన తరగతుల వారికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని తెలిపారు. పారిశుధ్య కార్మికుల కోసం ప్రధానమంత్రి సూరజ్‌పోర్టల్ వడ్డీలేనిరుణాలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లాకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయభవన నిర్మాణపనులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం ఆయన పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలన్నారు.

ఇద్దరు అటవీ అధికారుల సస్పెన్షన్

వాంకిడి, మార్చి 13: మండలంలోని కోమటిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తదుబ్బగూడ గ్రామానికి చెందిన బొయిరు మల్లయ్య, చిచొల్కర్ గణపతి, బోయిరే రమేష్ అనే ముగ్గురు చేపలవేటకు వెళ్తుండగా వారిని అటవీ అధికారులు ఎఫ్ఎస్‌వో అతారుద్దీన్, బీట్ అధికారి సాదిక్ వన్యప్రాణుల వేటకు వెళ్తున్నారంటూ చితకబాధారు. అనంతరం వారినుంచి రూ.40వేలు డిమాండ్‌చేశారు. దీంతో బాధితులు గ్రామ మాజీఉపసర్పంచ్ పురుషోత్తంను కలిసి తెలపగా ఆయన రూ.25వేలకు ఒప్పించారు. ఆ డబ్బులను అధికారులకు అప్పగించే క్రమంలో పురుషోత్తం వీడియో తీసాడు. ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయగా వైరల్ అయ్యాయి. ఈ విషయంపై బుధవారం ఎఫ్ఆర్వో అప్పలకొండ దుబ్బగూడ గ్రామంలో బాధితులను విచారించగా అటవీఅధికారులు డబ్బులు తీసుకున్నట్లు రుజువు కావడంతో ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామన్నారు. ఇద్దరు అటవీఅధికారులు ఎఫ్ఎస్‌వో అతారుద్దీన్, బీట్ అధికారి సాదిక్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పంకజవల్లి సేవలు చిరస్మరణీయం

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 13: బాలభారతి ఎయిడెడ్ హైస్కూల్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు పంకజవల్లి విద్యారంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని బాలభారతి ఎడ్యుకేషన్ సొసైటీ వైస్‌చైర్మన్ నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం బాలభారతి పాఠశాలలో ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయన మాట్లాడారు. ఆమె ఆశయాలను అంతా కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లాఅధ్యక్షుడు డాక్టర్‌శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు పంకజవల్లి మేడం అన్నారు. చక్కటి విద్యాబుద్ధులు నేర్పిడటంతో తాను డాక్టర్‌గా ఎదిగినట్టు తెలిపారు. అనంతరం వివిధశాఖల్లో పనిచేస్తున్న పలువురు పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పంకజవల్లితో ఉన్న అనుబంధాన్ని వివరించారు. కార్యక్రమంలో బాలభారతి చైర్మన్ వసీం, ప్రధానోపాధ్యాయురాలు సువర్ణలత, పీఈటీ వినోద్‌రావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సదుపాయాలు కల్పించాలి

ఆసిఫాబాద్, మార్చి 13: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని బీజేపీ జిల్లాఉపాధ్యక్షుడు విశాల్ డిమాండ్ చేశారు. ఆసుపత్రిని హిందువాహిని నాయకులతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుప్రతిలో సరైన సౌకర్యాలు, మందులు లేక రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగరాజు, ప్రణయ్, మల్లన్న, సాయి, తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

వాంకిడి, మార్చి 3: మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని గొండుకోసర, కోపగూడ, వెల్గి, ఎనోలి, పిప్పర్‌గొంది గ్రామాల్లో రూ.21కోట్ల ఐటీడీఏ నిధులతో బీటీరోడ్లు, వంతెన పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అన్నిమౌళిక సదుపాయాలు ఉండేవిధంగా చూస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అజయ్ కుమార్, ఎంపీపీ విమలాబాయి, ఎంపీటీసీ ప్రవీణ్, తుకారాం, అయ్యూబ్, కిష్టు, సోనేరావు, మనోహర్, రాకేష్, దీపక్, శైలేష్, అశోక్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

కోనప్ప రాకతో పార్టీకి మరింత బలం: డీసీసీ అధ్యక్షుడు



మాట్లాడుతున్న విశ్వప్రసాద్ రావు



బెజ్జూరులో మాట్లాడుతున్న కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పరాకతో కాంగ్రెస్‌పార్టీ సిర్పూర్ నియోజవర్గానికి మరింతబలం చేకూరుతుందని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్‌రావు అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కోనప్ప నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలోకి కోనేరు కోనప్పను ఆహ్వానిస్తున్నామన్నారు. కోనప్ప మాకు మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు. అనంతరం కోనేరు కోనప్ప మాట్లాడుతూ కార్యకర్తల అభీష్టం మేరకు తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ రావి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలించేందుకు అంతా కృషి చేయాలన్నారు. సమావేశంలో జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, రావి మురళి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యర్థులు ఏకమయ్యారు..

ప్రతిఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి కోనేరు కోనప్ప, రావి శ్రీనివాస్ ప్రత్యర్థులుగా ఉంటున్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీలో చేరటంతో కోనేరు కోనప్ప రావి శ్రీనివాస్ ఏకం కావటం ఇప్పుడు రాజకీయల్లో చర్చకు తెరలేపింది.

నేడు కాగజ్‌నగర్‌కు రానున్న మంత్రులు

కుమరం భీం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కారు దిగి కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరనున్నారు. ఈ మేరకు గురువారం కాగజ్‌నగర్‌కు గిరిజన శాఖమంత్రి సీతక్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు రానున్నారు. వీరి సమక్షంలోనే కోనప్ప కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నట్టు డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ తెలిపారు.

బీఎస్పీతో పొత్తుతోనే పార్టీని వీడుతున్నా - మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

బెజ్జూరు/కౌటాల/చింతలమానేపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో తనపై పోటీచేసి ఇష్టం వచ్చిన విధంగా తిట్టి తన ఓటమికి కారకుడైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో జతకట్టడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం బెజ్జూరు, కౌటాల, చింతలమానేపల్లి మండల కేంద్రాల్లో కార్యకర్తలతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన భవిష్యత్ ప్రణాళికను ప్రటించారు. బీజేపీ ప్యాకేజీతో ఇక్కడికి వచ్చి తనఓటమికి కారకుడైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోవడం జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు. ఈ క్రమంలో కాగజ్‌నగర్‌లోని వినయ్‌గార్డెన్‌లో ఈనెల14న పలువురు మంత్రుల సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం తన కార్యకర్తలంతా పెద్దఎత్తున తరలిరావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు జగ్గాగడౌడ్, వెంకన్న, ఓంప్రకాష్, బషరత్‌ఖాన్, రామకృష్ణ, సకారాం, మహేష్, నరేందర్‌గౌడ, విశ్వనాథ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు సహకరించాలి

వాంకిడి, మార్చి 13: కుష్టువ్యాధి నివారణకు ప్రతిఒక్కరు సహకరించాలి వైద్యఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ పేర్కొన్నారు. కుష్టువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలం లోని ఖిరిడి, ఇందాని గ్రామాలకు సందర్శించి కుష్టు వ్యాధి కార్యక్రమం కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని ఇంటికివెళ్లి పర్యవేక్షించారు. గ్రామాల్లో ఇద్దరిని కుష్టువ్యాధి అనుమానితులను గుర్తించామని ఆయన తెలిపారు. మండలంలో 37బృందాలుగా ఏర్పడి కుష్టువ్యాధి నివారణ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది మమత, ఏఎన్ఎం కృష్ణ కుమారి, ఆశా కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆసిఫాబాద్, మార్చి 13: రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో మున్నూరుకాపు కార్పొరేషన్‌కు ఆమోదం తెలపడంపై మున్నూరుకాపు సంఘం సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకన్న, సురేష్, సతీష్, వెంకటేశం, జక్కయ్య, తిరుపతి, గణపతి, శంకర్, మధుకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం



యువతకు ఉపాధి కల్పిస్తున్న సింగరేణి



యువకుడికి నియామకం పత్రం అందిస్తున్న జీఎం

శ్రీరాంపూర్, మార్చి 13: సింగరేణి సంస్థ ఇస్తున్న కారుణ్య నియామకాలతో యువతకు ఉపాధి లభిస్తోందని శ్రీరాంపూర్ జీఎం బి సంజీవరెడ్డి న్నారు. బుధవారం 13మంది యువతకు కారుణ్య నియామకపత్రాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ, దక్షిణభారతంలో అధిక మందికి ఉపాధి అందిస్తున్న సంస్థ సింగరేణి అని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందినవారు సీనియర్ ఉద్యోగుల సూచనలు, సలహాలతో నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్ఓ టు జీఎం వి పురుషోత్తమ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: సింగరేణిలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న యువత ఇష్టపడి పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి కృషిచేయాలని మందమర్రి జీఎం మనోహర్ పేర్కొన్నారు. బుధవారం జీఎం కార్యాలయంలో మెడికల్ ఇన్వాలిడేషన్ కింద 11మందికి కారుణ్య నియామకపత్రాల పంపిణీకి హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేశ్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

బదిలీ అయిన అధికారికి సన్మానం

శ్రీరాంపూర్, మార్చి 13: బెల్లంపల్లి రీజియన్ జీఎం(రక్షణ)గా పనిచేస్తున్న కె హరినారాయణ గుప్తా రామగుండం రీజియన్ జీఎం(రక్షణ)గా బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఎస్ఆర్పీ3 గ్రూప్‌ఏజెంట్ గోపాల్‌సింగ్, మేనేజర్ సంతోష్‌కుమార్ బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి జి శ్రీధర్‌రావు, గని అధికారులు పాల్గొన్నారు.

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

ఆసిఫాబాద్, మార్చి 13: ఆసిఫాబాద్ మండలం గుడెన్‌ఘాట్ గ్రామానికి చెందిన సుమలత(30) చేసిన అప్పులు తీర్చలేక మన స్థాపంతో బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమలత తల్లిదండ్రుల గ్రామమైన గూడెన్‌ఘాట్‌కు వచ్చి పది ఎకరాల భూమిని అప్పు చేసి కౌలుకు తీసుకుంది. కౌలుకు తీసుకున్న భూమిలో పత్తివేయగా అందులో నష్టాలు వచ్చాయి. చేసిన అప్పులు తీర్చలేక భార్యభర్తలు బాధపడుతుండేవారు. మంగళవారం సుమలత ఇంట్లో ఉన్న పురుగుల మందుతాగి కిందపడి అపస్మారకస్థితికి చేరుకుంది. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఆసిఫాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి తండ్రి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసునమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సైమహేందర్ తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరు..

చింతలమానేపల్లి, మార్చి 13: మండలంలోని రవీంద్రనగర్-2 గ్రామానికి చెందిన సంజిత్ మండల్(40) బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నిరోజుల నుంచి సంజిత్ మండల్ మానసిక స్థితి బాగాలేక తిరుగుతున్నాడన్నారు. ఈ క్రమంలో ఈనెల 11న వ్యవసాయ భూమిలో పురుగుల మందు తాగి అపస్మారకస్థితికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు ఆయన కోసం వెతకగా వ్యవసాయభూమిలో పడి ఉండడం చూశారు. పురుగుల మందు తాగానని తెలపడంతో వెంటనే అతన్ని ఆసుప్రతికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి సోదరుడు సమీర్‌మండల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతు న్నట్లు తెలిపారు.

మిస్సింగ్ కేసు నమోదు

సిర్పూర్(టి), మార్చి 13: హైదరాబాద్ చంపాపేటకు చెందిన రంగాపురం రాములు అదృశ్యమైనట్లు సిర్పూర్(టి) పోలీసుస్టేషన్ నమోదు చేసినట్లు కౌటాల సీఐ సాదిక్ పాషా తెలిపారు. రాములు సిర్పూర్(టి) మండలం పెద్దబండ వద్ద లారీ మరమ్మతుల కోసం నిలపగా భోజన సమయంలో పెరుగు తీసుకువస్తానని పెద్దబండకు వెళ్లి వస్తానని చెప్పి అదృశ్యమైనట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మోతీరాం

కెరమెరి, మార్చి 13: వేసవిలో గ్రామాల్లో తాగునీటిఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మోతీరాం అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో భూగర్భజలాలు అడుగంటి గ్రామాల్లో చేతిపంపులు, బోరుబావులు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. వీటిపై ఆయాగ్రామాల ప్రత్యేకాధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనులు చేసుకోవాలన్నారు. వైస్‌ఎంపీపీ కలాం మాట్లాడుతూ మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం చిన్నగా ఉండడంతోపాటు నెహ్రూనగర్‌లో ఉండడంతో అసౌకర్యంగా ఉందన్నారు. ఎంపీడీవో కార్యాలయం పక్కనగల ఐకేపీ కార్యాలయంలోకి తరలించేందుకు తీర్మాణంచేసి కలెక్టర్‌కు పంపించాలన్నారు. అలాగే మిషన్ భగీరథ నీరు ప్రజలు వాడటం లేదన్నారు. ఈ విషయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చొరవతీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇన్‌చార్జి వైద్యాధికారి వినోద్ మాట్లాడుతూ ఆస్పత్రిలో రెండు డాక్టర్ల పోస్టులు, సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అనంతరం పలుశాఖల అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ద్రుపతాబాయి, ఎంపీడీవో కృష్ణారావు, ఎంపీవో అంజద్‌పాషా, ఏవో గోపికాంత్, ఏఈ విశ్వేశ్వర్, ఆడె ప్రకాష్, స్వర్ణలత, స్టీవెన్ పాల్గొన్నారు.

పీఎం జీవనజ్యోతి బీమా చెక్కుల పంపిణీ

వాంకిడి, మార్చి 13: మండలంలోని గోయగాం గ్రామానికి చెందిన కనక కైలాస్‌కు బుధవారం రూ.2లక్షల ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాచెక్కును బ్యాంకు మేనేజర్ నందకృష్ణ అందజేశారు. మూడు నెలల క్రితం కనక రంభబాయి అనారోగ్యంతో మృతిచెందడంతో మృతు రాలు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చేయించుకోవడంతో ఆమె భర్తకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వివేక్ సీఎస్పీ భిక్షపతి, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

జైనూర్: ఉమ్మడిజిల్లాలో కోలాం అధివాసీ సంక్షేమం కోసం కృషిచేయాల్సిన అవసరం ఉందని ఆదిలాబాద్ ఆత్రం సుగుణక్క అన్నారు. బుధవారం మండలంలోని జాంగవ్ కోలాంగూడలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోలాం ఆదివాసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

వాంకిడి: మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని బుధవారం సీఈవో అనీల్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కేంద్రంలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పరిశీలించారు.

చింతలమానేపల్లి: విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎంపీపీ నానయ్య అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నతపాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

కౌటాల: మండలంలోని తాటిపల్లి కుర్తా దేవస్థానంలో బుధవారం సుబ్రమణ్యస్వామి విగ్రహప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.

కాగజ్‌నగర్: మండలంలోని రాస్పెల్లిలో బుధవారం ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

-సిర్పూరు(టి) మండల కేంద్రం నుంచి మంగళవారం ప్రారంభమైన పేదరిక నిర్మూలన పాదయాత్ర బుధవారం కాగజ్‌నగర్‌కు చేరుకుంది.

పెంచికలపేట: మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు.

సిర్పూర్(టి): జాతీయ ఉపాధిపథకంలో కూలీలసంఖ్య పెంచాలని సత్యనారా యణ, ఎంపీవో కృష్ణమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని పారిగాం, హుడ్కిలి, నవేగాం తదితర గ్రామాల్లో పర్యటించి ఈజీఎస్ నర్సరీలను పరిశీలించారు.

దహెగాం: గ్రామపంచాయతీల్లో వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని డీఎల్‌పీవో సురేష్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని కోత్మీర్, దహెగాం గ్రామ పంచాయతీలను తనిఖీ చేశారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45
తాక్మూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
అంబిక 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీ సాయిపూజ 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మీ 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00

మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 1.30PM
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM
ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ 4.05PM
గలేరియా - పంజాగుట్ట 1.30PM
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM
ప్రసాద్స్ - మూసారాంబాగ్ 1.15PM
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.20PM
ఆర్టియమ్ - గచ్చిబౌలి 4.10PM

ఎఎంబి నోవా - మల్లాపూర్ 10.20PM
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM
ఎంపి మాల్ - కాచిగూడ 1.30PM
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50PM
4.10PM
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM
ఎస్.ఏ.ఎస్.ఐ. - మల్కాజ్‌గిరి 4.55PM
11.00PM
సుధా - శాలిబండ 1.40PM
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05
ఏసియన్ సత్యం - అమీర్‌పేట 10.25,1.15,7.15,10.20
10.50,1.35,4.30,7.35,10.30

సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి 10.45,4.30,7.30,10.35
10.50PM
10.50PM
చందానగర్ 10.50PM
మియాపూర్ 1.45PM

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
10.15,1.30
మూవీటైమ్ - అమీర్‌పేట 7.00PM
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్మైమాల్ - సనత్‌నగర్ 1.00PM
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35

వరంగల్ | ఖమ్మం | నిజామాబాద్ | కరీంనగర్ | నల్గొండ | మహబూబ్‌నగర్ | మెదక్ | ఆదిలాబాద్ | రంగారెడ్డి | రాయచూర్

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am
ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
పివిఆర్ - మూసారాంబాగ్ 5.45pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM
తాక్మూరి - ఇసిఐఎల్ 2.00PM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 7.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm
ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ 4.10pm
గలేరియా - పంజాగుట్ట 4.35pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 5.00pm
4.10pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.30pm
ఆర్టియమ్ - గచ్చిబౌలి 1.20pm
4.50pm
10.40pm
1.45pm
7.40pm
7.50pm
4.30pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm
ఎస్.పి.ఐ.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm
మంత్రాసమాల్ - అత్తాపూర్ 1.55pm
సుధా - శాలిబండ 8.05pm
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm

1.25pm
1.10pm
4.30pm
11.00am
10.50am
10.00am
7.20pm
3.10pm
4.30pm
4.20pm
10.50pm
4.40pm
10.45,4.45
2.00,7.45
10.00,6.00
7.30pm
11.00am
11.00am
10.50pm
1.30pm
4.00pm
4.25pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
గలేరియా - పంజాగుట్ట 11.00am
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
ఎఎఐ నోవా - మల్లాపూర్ 1.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.20am
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

SRI VIJAYA FILMS

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4K Laser Projection & Dolby Atmos Sound

11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.30
అలంకార్ (ప్రసాద్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

11.00,2.15,6.00,9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మేఘా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.00,9.15
వెంకటరమణ/శ్రీసాయి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40
తాక్మూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
విజయలక్ష్మి - ఎల్‌.బి.నగర్ 1.45pm
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

రేపటి నుండి
ఈశ్వర్ - అత్తాపూర్
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
BR హైటెక్ 70 - మాదాపూర్
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
భ్రమరాంబ 70ఎంఎం - బీహెచ్ఈఎల్
మహాలక్ష్మి 70ఎంఎం - వనస్థలిపురం
మహర్ 70ఎంఎం - వాల్టెర్
ముకుంద్ - మేడ్చల్


రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM
తాక్మూరి - ఇసిఐఎల్ 11.00AM

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30AM
తాక్మూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM
ఆర్తి 70ఎంఎం ఎ/సి - సఫీల్‌గూడ 11.00,2.00,6.00,9.00

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
ఎఎఐ నోవా - మల్లాపూర్ 4.50pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమాక్స్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

NAVODAYA PICTURES 9505093322, 9848028739

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి?

నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు



ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్‌రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

వినోద్ కబ్జాలపై కేసీఆర్ మాట్లాడరేం?

- బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలు
- ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు.. బీఆర్ఎస్ గతే పడుతుంది: బండి సంజయ్



కరీంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్వాహా చేసిన రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూములపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూ కబ్జాల బాగోతం ఇటీవల వెలుగులోకి రావడం.. ఫలితంగా ఆరుగురు కార్పొరేటర్లు జైలుకు వెళ్లడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆరే పెద్ద అవినీతి పరుడని.. కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహారా కుంభకోణాల్లో ఉన్నారని సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ అవినీతి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలియడంతో రాజీనామా చేయాలని కోరింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అప్పుడు రాజీనామా చేసిన కేసీఆర్.. తెలంగాణ కోసమే చేశానని డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చినా.. అందుకు బాధ్యుడైన కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే పడుతుందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా: కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: ఇటీవల జరిగిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు వ్యవహారంతోనే తాను పార్టీని వీడితున్నట్టు బీఆర్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ ఉండగా, ఎంపీ ఎన్నికల కోసం నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని అన్నారు. సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా పొత్తు వ్యవహారంతోనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. గురువారం కాగజ్‌నగర్‌లో జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు. 2023 ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున కోనప్ప, బీజేపీ నుంచి డాక్టర్ హరీశ్‌బాబు, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కోనప్ప మూడువేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ హరీశ్‌బాబు చేతిలో ఓడిపోయారు. కోనప్ప 2004లో కాంగ్రెస్, 2014లో బీఎస్పీ, 2018 బీఆర్ఎస్ తరుపున గెలుపొందారు.

రెండో సీటూ ఇవ్వండి..!

- బీఆర్ఎస్‌కు బీఎస్పీ ప్రతిపాదన
- నాగర్‌కర్నూల్‌కు ఓకే.. ఆదిలాబాద్‌పై ఆలోచిద్దామన్న కేసీఆర్!
- ఇరుపార్టీలు మరోసారి భేటీ అయ్యే చాన్స్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో పొత్తు, ఆయా స్థానాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకునేందుకు బుధవారం నందినగర్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఆయనతో బీఎస్పీ కేంద్ర సమన్వయకర్త, ఎంపీ రాంజీగౌతమ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమయావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై ఇరు పార్టీల నేతలు చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా.. బీఆర్ఎస్‌ను నాగర్‌కర్నూల్‌తోపాటు ఆదిలాబాద్ సీట్లను బీఎస్పీ కోరినట్లు సమాచారం. అయితే నాగర్‌కర్నూల్ స్థానం ఇచ్చేందుకు సుముఖత చూపిన కేసీఆర్.. ఆదిలాబాద్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. బీఎస్పీకి కేటాయించే స్థానాలపై పూర్తి స్పష్టతరాని కారణంగా.. ఇరు పార్టీలు మరోసారి భేటీ కానున్నాయని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అన్ని విషయాలపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కుటుంబం ఉసురుతీసిన 9 మందిపై కేసు

- నిందితుల్లో ఐదుగురు విలేకర్లు, హోంగార్డు
- ముగ్గురి అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు
- వేధింపులు భరించలేక ఈ నెల 3న ముగ్గురు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎన్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), ననికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

అధినేత వద్దకు ఆరూరి

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గమధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఉద్రికత్త మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్టు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి

"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.



కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్ధన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పఠాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తామ"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీ భవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.



రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కషిష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు... వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పాముపోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరిపింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యరిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.





రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమిర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హవేరీ)కి చోటు దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరి కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా మిగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.



సజావుగా ఇంటర్ పరీక్ష

ఏసీసీ, మార్చి 13: ఇంటర్ పబ్లిక్ పరీక్ష బుధవారం జిల్లా వ్యాప్తంగా సజావుగా జరిగింది. మొదటి సంవత్సరం జనరల్‌లో 6,120 మందికి గానూ 5,722 మంది పరీక్షకు హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 995 మందికి 907మంది హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 25 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఐఈవో శైలజ తెలిపారు.

ఇఫ్తార్ | 6:27
గురువారం
సహర్ | 5:03
శుక్రవారం

పెద్దపల్లి బీజేపీ అభ్యర్థిగా శ్రీనివాస్



జి శ్రీనివాస్

మంచిర్యాల, మార్చి 13(ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు గొమాస శ్రీనివాస్ పేరు ఖరారైంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రీనివాస్ నేతకాని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. 2009 పెద్దపల్లి టీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన శ్రీనివాస్ అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేకానంద చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం టీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన శ్రీనివాస్ పలుమార్లు ఎంపీ టికెట్ ఆశించినప్పటికీ వరించలేదు. దీంతో ఇటీవల ఢిల్లీలో బీజేపీ అగ్రనేత జేపీ నడ్డా సమక్షంలో ఆ పార్టీలో చేరి టికెట్ సాధించారు. బీజేపీ బుధవారం విడుదల చేసిన జాబితాలో పెద్దపల్లి అభ్యర్థిగా గొమాసకు చోటు కల్పించారు.

అసాంఘిక శక్తులకు సహకరించొద్దు

కోటపల్లి, మార్చి 13: అసాంఘిక శక్తులకు అవకాశం కల్పించవద్దని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని అన్నారం గ్రామంలో సీఐ సుధాకర్ , పోలీసుసిబ్బందితో కలిసి నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి తనిఖీలు చేపట్టిన పోలీసులు సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 12 ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామస్థులతో నిర్వహించిన సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. అసాంఘిక శక్తులకు అవకాశం ఇవ్వవద్దని, మావోలకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు , కొత్తగా వచ్చిన వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతలతో పాటు సమాజ సేవకు పోలీసులు పాటు పడుతున్నారని , ఎలాంటి సమస్యలున్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామంలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై రాజేందర్, స్పెషల్ పార్టీ, టీఎస్ఎస్‌పీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

జగిత్యాల టౌన్, మార్చి 13 : హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదుతో పాటు రూ. 1,000 జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు అదనపు సెషన్స్ జడ్జి నారాయణ బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని బుడిగ జంగాల కాలనీకి చెందిన డొక్క రాజారం అనే వ్యక్తి వేములవాడ దైవ దర్శనానికి వెళ్లాడు. మరుసటి రోజు జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్‌లో 19 అక్టోబరు 2022 రోజున తన స్నేహితులతో మద్యం తాగుతున్న సమయంలో డొక్క రాజారం, కడమంచి మస్తాన్ అనే ఇద్దరు వ్యక్తులకు మధ్య రూ. 500 విషయంలో గొడవ జరిగింది. ఈ పగను మనసులో పెట్టుకుని చెట్టుకింద నిద్రిస్తున్న రాజారం తలపై మస్తాన్ బండరాయితో హత్యాయత్నం చేశాడు. దీంతో స్థానికులు రాజారాంను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి భార్య గంగామణి జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి సీఐ కిషోర్ కేసు నమోదు చేశారు. అదనపు పీపీ మల్లేశం కేసు వాదించగా ప్రస్తుత ఎస్సైతో పాటు కోర్టు పోలీసులు కిరణ్ కుమార్, శ్రీనివాస్ సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో ముద్దాయి మస్తాన్‌కు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ముద్దాయికి శిక్ష పడడంలో కృషి చేసిన పోలీసుల అధికారులను, సిబ్బందిని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు.

తల్లిదండ్రులు మందలించారని కొడుకు బలవన్మరణం



అజయ్(ఫైల్)

కాసిపేట, మార్చి 13: దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చౌడుగూడెంకు చెందిన కుర్సెంగ అజయ్(19) తల్లింద్రుదలు మందలించారని మనస్తాపం చెంది మంగళవారం రాత్రి గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎస్సై ఆంజనేయులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. కుర్సెంగ మహ దు-సీతాబాయి దంపతులకు నలుగురు కుమారులు ఉన్నారు. ఇందులో అజయ్ రెండో కుమారుడు. చిన్నప్పటి నుంచి చదువుపై ఆసక్తి లేకపోవడంతో రెండో తరగతిలోనే చదువు మానేసి వ్యవసాయ కూలి పనులు చేస్తూ మద్యానికి బానిసయ్యాడు. మంగళవారం ఉదయం జులాయిగా తిరగకుండా పనులు చేసుకోవాలని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలో అజయ్ మంగళవారం రాత్రి గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసు కున్నాడు. బుధవారం ఉదయం గమనించిన స్థానికులు కుటుంబీకులకు సమా చారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తర లించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు డిప్యూటీ సీఎం రాక

జైపూర్, మార్చి 13: సింగరేణి థర్మల్ పవర్‌ప్లాంట్ విస్తరణలో భాగంగా 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్‌పవర్‌ప్లాంటు నిర్మాణానికి శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయడానికి రానున్నట్లు అధికారులు తెలిపారు. హెలిప్యాడ్‌కు సంబంధించిన పనులను ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం రామగుండం సీపీ శ్రీనివాస్ ఎస్టీపీపీని సందర్శించి భద్రతపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుండడంతో ఈ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్నారని సింగరేణి ఉన్నతాదికారులు ఎస్టీపీపీ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

వసతి గృహ సంక్షేమాధికారుల సంఘం జిల్లా కార్యవర్గం

ఏసీసీ, మార్చి 13: మంచిర్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ సంక్షేమాదికారుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో ఎన్నుకున్నారు. కేంద్ర సంఘం అధ్యక్షుడు గౌస్‌ఆస్మీ, కార్యదర్శి మాధవ్ సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మోసిన్ అహ్మద్, కార్యదర్శిగా కోరుట్ల శ్రీనివాస్, కోశాధికారిగా మల్లేష్, అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలుగా సుధాలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నూర్జహన్, సునీత, కార్యవర్గసభ్యులుగా రమేశ్, సుధర్మను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు సమన్వయకర్తగా లచ్చన్న వ్యవహరించారు.

పరీక్ష రాస్తుండగా విద్యార్థినికి ఫిట్స్

- ఆస్పత్రికి తరలించిన పోలీసులు

ఏసీసీ, మార్చి 13: మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్ మోడల్ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాస్తుండగా ప్రణీత అనే విద్యార్థినికి ఫిట్స్ వచ్చి పడిపోగా ఎస్సై రాములు పోలీసు వాహనంలో ఆస్పత్రికి తరలించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థిని ప్రణీత పరీక్ష రాస్తుండగా ఆకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి కిందపడిపోయి అపస్మారక స్థితిలోకి చేరుకుంది. పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తూ అక్కడకు వచ్చిన ఎస్సై రాములు విషయం తెలుసుకుని వెంటనే సిబ్బందితో కలిసి పోలీసు వాహనంలో ఆమెను సమీపంలోని రాజీవ్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అక్కడ ప్రథమచికిత్స నిర్వహించిన అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థిని తండ్రి వివరాలు సేకరించి సమాచారం అందించారు. ఆమె కోలుకునే వరకు అక్కడే ఉండి తండ్రికి అప్పగించారు.

తెగిపడిన రైల్వే విద్యుత్ తీగలు

మందమర్రి టౌన్, మార్చి 13: మంచిర్యాల జిల్లా మందమర్రి రైల్వేస్టేషన్ సమీపంలోని నార్లపూర్ రైలు గేటు మధ్యన రైళ్లకు సరఫరా చేసే విద్యుత్ తీగలు బుధవారం ఉదయం తెగిపడ్డాయి. దీంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి కాజీపేటకు వెళ్లే రైల్వే మార్గం మధ్యలో ఈ విద్యుత్ తీగలు తెగిపడి ఉన్నాయి. ఉదయం కాజీపేట నుంచి సిర్పూర్ వెళ్తున్న గూడ్సు రైలు డ్రైవరు విద్యుత్ తీగలు తెగిపడడం గమనించి కాజీపేట రైల్వే జంక్షన్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. సికింద్రాబాద్ కాసిపేట రైల్వే జం క్షన్ నుంచి అధికారులు వచ్చి మరమ్మతులు చేపట్టారు. సుమారు 6గంటల పాటు శ్రమించి మరమ్మతులు పూర్తి చేశారు.

కవ్వాల గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కార్యవర్గం

జన్నారం, మార్చి 13: కవ్వాల గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కమిటీని సమితి వ్యవస్థాపకుడు తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా తుడుం సూరయ్య, అధ్యక్షుడిగా రవి, ఉపాధ్యక్షులుగా రాజలింగు, అంజన్న ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిరుపతి, కోశాధికారిగా శేఖర్, సెక్రటరీగా అనిల్, అక్రమ్‌ఖాన్, జనరల్‌సెక్రటరీగా నరేష్, జాయింట్ సెక్రటరీగా మహేష్, సభ్యులుగా రమేశ్, శ్రీనివాస్, రాజన్న, వెంకన్న, బాపన్న, మురళిని ఎన్నుకున్నారు.

తీరనున్న కష్టాలు

- పట్టణంలో పెండింగ్ పనులకు కౌన్సిల్ సభ్యుల తీర్మానం
- వంద ఫీట్ల రోడ్డు, రైల్వే ట్రాక్‌పై వంతెన నిర్మాణానికి ప్రణాళిక
- కూరగాయల మార్కెట్ ప్రాంగణంలోనే సమీకృత భవనం

మంచిర్యాల, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రజలకు కష్టాలు తీరనున్నాయి. మంచిర్యాల జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేసేందుకు మార్గం సుగమం అయింది. ఈ మేరకు ఆయా శాఖల అనుమతితో పనులు చేపట్టేందుకు దాదాపుగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న పలు పనులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు కృషితో ఎట్టకేలకు మోక్షం లభించనుంది. మంచిర్యాల పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడ్డనాటి నుంచి శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. గతంలో గ్రేడ్-1 మున్సిపాలిటీగా పేరున్న మంచిర్యాల ఇప్పటి వరకు పెద్దగా అభివృద్ధి సాధించలేదనే చెప్పాలి. 2016లో కొత్త జిల్లాలు ఏర్పడ్డ తరువాత మంచిర్యాల అభివృద్ధికి మోక్షం లభించినట్లయింది.

జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక..

జిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక మంచిర్యాల పట్టణంలో జనాభా పెరుగుతోంది. రోడ్లపై వాహనాల రాకపోకలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ప్రమాదాల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. దీనికి తోడు ట్రాఫిక్‌ను ప్రధాన రోడ్ల గుండా కాకుండా దారి మళ్లించే అవకాశం కూడా లేకుండా పోయింది. దీనికి కారణం మాస్టర్ ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేయవలసిన బై పాస్ రోడ్ల నిర్మాణం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉండిపోయింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం జిల్లా కేంద్రం చుట్టూ నలువైపులా విశాలమైన బైపాస్ రోడ్లు నిర్మించాల్సి ఉంది. కాగా కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు ఎదురుకావడంతో రోడ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.

ఇప్పటికీ పట్టణంలోని వైశ్యాభవన్ నుంచి లక్ష్మీ టాకీస్ వరకు ఒకే ఒక్క బైపాస్ రోడ్డు నిర్మాణం జరగడం విశేషం. దీంతోపాటు వైశ్యా భవన్ నుంచి ఎల్ఐసీ కాలనీ మీదుగా గోదావరి రోడ్డు వరకు మరో బైపాస్ నిర్మాణం జరగాల్సి ఉండగా, భూ సేకరణ సమస్య కారణంగా అర్థాంతరంగా నిలిచి పోయింది. అలాగే లక్ష్మీటాకీస్ చౌరస్తా నుంచి రాముని చెరువు మీదుగా రైల్వే ట్రాక్ దాటుతూ శ్రీశ్రీ నగర్‌లోని జాతీయ రహదారి-63కి అనుసంధానం చేయవలసిన 100 ఫీట్ల బైపాస్ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ రోడ్డు నిర్మాణ పనులను ఆర్‌అండ్‌బీ శాఖకు అప్పగిస్తూ బుధవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావే శంలో పాలకవర్గం తీర్మానం చేసింది. ఈ రహదారి నిర్మాణం శ్రీశ్రీ నగర్ నుంచి ప్రారంభమై భూ సేకరణ సమస్య వల్ల మధ్యలో నిలిచి పోయింది. ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో రోడ్డు నిర్మాణానికి అంకురార్పణ జరుగనుంది. ఈ రహదారి పూర్తయితే పట్టణంలో వాహనాల రద్దీ గణనీ యంగా తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉన్నాయి. గోదావరి ఖని వైపు వెళ్లాల్సిన వాహనాలు బైపాస్ మీదుగా వెళ్లడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తీరనున్నాయి.



వంద ఫీట్ల బైపాస్ రోడ్డు

రూ. 6.61 కోట్లతో

పట్టణంలో ప్రధాన కూరగాయల మార్కెట్ స్థానిక బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో ఉంది. పట్టణ నలమూలల ఉండే ప్రజలకు అందుబాటులో ఉండడంతో ప్రత్యేక నిధులు రూ. 6.61 కోట్లతో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వ హయాంలో ఆర్‌అండ్‌బీ అతిథిగృహ ఆవరణలో నిర్మించతలపెట్టిన సమీకృత మార్కెట్ భవన నిర్మాణాన్ని అక్కడి నుంచి తొలగించనున్నారు. దీన్ని కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో నిర్మించనున్నారు. ఆర్‌అండ్‌బీ అతిథిగృహ ఆవరణలో మాతా శిశు సంరక్షణ కేంద్రం నిర్మించనున్నారు. ఆస్పత్రి నిర్మాణానికి స్థలం అప్పగించాలని ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. సమీకృత భవనం కోసం నిర్మించిన పిల్లర్లను తొలగించి, ఆ స్థానంలో ఆస్పత్రి నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే అనుమతులు లభించినందున త్వరలో టెండరింగ్ ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించనున్న స్థలం

బైపాస్ రోడ్డుకు మధ్యలో..

లక్ష్మీటాకీస్ చౌరస్తా నుంచి రాముని చెరువు గా మీదుగా నిర్మించే 100 ఫీట్ల బైపాస్ రోడ్డుకు మధ్యలో అడ్డంగా సికింద్రాబాద్-న్యూ ఢిల్లీ ప్రధా న రైల్వే మార్గం ఉంది. ట్రాక్‌పై హై లెవల్ వం తెన నిర్మిస్తేనే రహదారి నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోతాయి. రైల్వే ట్రాక్‌పై వంతెన నిర్మాణాన్ని ఆర్‌అండ్‌బీ శాఖకు అప్పగిస్తూ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసినందున రహదారి నిర్మాణానికి మార్గం సుగమం అయింది. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన వెంటనే రోడ్డు, వంతెన పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఐబీ చౌరస్తా పేరు మార్పునకు..

జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల కూడలి అయినటువంటి ఐబీ చౌరస్తా పేరును ఇక మీదట అంబేద్కర్ చౌరస్తాగా మార్పు చేయను న్నారు. చౌరస్తాలో 12 ఫీట్ల పొడవున్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఉంది. కుల సంఘాల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ పాలక వర్గం కూడలి పేరు మార్పిడికి తీర్మానం చేసింది. కాగా కూడలి పేరు మార్చేందుకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి కావడంతో సంబంధిత ఫైలును జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపేందుకు సభ్యులు తీ ర్మానం చేశారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే అధికారికంగా కూడలి పేరును అంబేద్కర్ చౌరస్తాగా మార్పు చేసే అవకాశాలు ఉన్నాయి.

వంద క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

జన్నారం, మార్చి 13: అక్రమంగా తరలిస్తున్న వంద క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్‌కు చెందిన శ్రావణ్ అనే వ్యక్తి వ్యాన్(టీఎస్01యుసీ5722)లో వంద క్వింటాల్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నాడనే సమాచారంమేరకు జన్నారం పోలీస్‌స్టేషన్‌లో బియ్యంను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ బియ్యాన్ని ఇంద్రవెల్లికి చెందిన సంతోష్ అనే వ్యాపారికి సరఫరా చేస్తున్నట్లు చెప్పాడని వివరించారు. వ్యాన్‌ను, పైలట్‌గా వెళ్లిన వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

భీమారం, మార్చి 13: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గొల్ల శ్రావణ్‌కు గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. మంచిర్యాల నుంచి సిరొంచ వైపు వెళ్తున్న వ్యాన్ ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న శ్రావణ్ కింద పడి గాయాలైనట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

30 లీటర్ల గుడుంబా పట్టివేత

చెన్నూరు, మార్చి 13: చెన్నూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిష్టంపేటలో బుధవారం ఓ ఇంట్లో తనిఖీ లు చేసి 30 లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న తెలిపారు. గుడుంబా విక్రయిస్తున్న దుర్గం లక్ష్మిని అదుపులోకి తీసుకుని చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని తెలిపారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



కోటపల్లి జడ్పీ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కోటపల్లి, మార్చి 13: మండలంలోని పారుపెల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, ఆట పాటలతో అలరించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం, పరీక్ష విధానం, మెళకువలపై హెచ్‌ఎం గుండేటి యోగేశ్వర్‌తో పాటు ఉపాధ్యా యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

భీమారం: భీమారంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృ త్యాలు అలరించాయి. కార్యక్రమానికి అతిథిగా ఎంఈవో రాధాకృష్ణమూర్తి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్రమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట: ధర్మారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సతీష్‌కుమార్, రాజేశం, లత, తిరుపతి, భాగ్యలక్ష్మి, నజియా, సులోచన , వెంకటేష్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్: ముల్కల్ల జడ్పీఎస్ఎస్ పాఠశాలలో బుధవా రం పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు గణపతిరెడ్డి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో రాజశేఖర్, రవీందర్, సబిత, అంజయ్య, జగన్‌మోహన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం..

- జైపూర్: మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నట్లు మైనింగ్ ఏడీ బాలు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
- బెల్లంపల్లి: మహాశివరాత్రి సందర్భంగా కన్నాలలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన జాతర హుండీ ఆదాయన్ని బుధవారం లెక్కించారు. మొత్తం రూ. 11,89.724 ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి తెలిపారు.

- పట్టణ ప్రజలు 30వ తేదీలోపు ఇంటి పన్ను చెల్లిస్తే వడ్డీలో 90 శాతం రాయితీ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు.

- భీమిని: రైతులకు రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్ దాటి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం రైతుబంధు డబ్బులు వారి ఖాతాల్లో పడలేదని తెలిపారు
- చెన్నూరు: చెన్నూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, జర్నలిస్టు వెంకట్రాజ్‌పై గుర్తు తెలియని దుండగులు దాడి చేయ డాన్ని ఖండిస్తూ జర్నలిస్టులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. బీజేపీ, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, గిరిజన సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.
- లక్షెట్టిపేటరూరల్: ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌టీయూ కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. లక్షెట్టిపేట పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో, తిమ్మాపూర్, జెండా వెంక టాపూర్ పాఠశా లలను సందర్శించి ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ సభ్యత్వం అందజేశారు.
- నస్పూర్: ఎస్ఎఫ్ఐ నస్పూర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గత నెల 18 నుంచి 28వరకు నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతి భ చాటిన విద్యార్థులుకు బుధవారం బహుమతులు పంపిణీ చేశారు. స్థానిక విద్యానగర్‌లోని రేడియంట్ స్కూల్‌లో మండల కార్యదర్శి ఈదునూరి అభినవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా విద్యాధికారి యాదయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై జితేందర్ విజేతలకు బహుమతులు అందజేశారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

ఏసీసీ, మార్చి 13: మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని సంఘం నాయకులు అన్నారు. ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో మున్నూరు కాపు సంఘం నాయకులు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, నల్ల శంకర్, పూదరి తిరుపతి, తూములనరేష్, బోరిగం రాజరారాం, కిషన్' శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, దాసరి లచ్చన్న , శ్రీదేవి, ప్రభాకర్, రాజు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాపుకార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ పరిణామమని తెలంగాణ మున్నూరు కాపు మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి పటేల్ అన్నారు. బుధవారం మందమర్రిలో వారు మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయం హర్షనీయమని కొనియాడారు. సమావేశంలో కుమారస్వామి, సతీష్, జనార్థన్, శ్రీనివాస్, రవీందర్, సంజీవ్, క్రాంతికుమార్ , శ్యాం, సత్తయ్య, బాపు, సంజీవ్ పటేల్ పాల్గొన్నారు.

41 అంశాలకు కౌన్సిల్ ఆమోదం

ఏసీసీ, మార్చి 13: మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావే శాన్ని చైర్మన్ రావుల ఉప్పలయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించి మొత్తం 41 ఎజెండా అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. సమావేశంలో వైస్ చైర్మన్ సల్ల మహేష్, కమిషనర్ మారుతి ప్రసాద్, కౌన్సిలర్లు,పాల్గొన్నారు.

73 అంశాలకు..

నస్పూర్, మార్చి 13: నస్పూర్ మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ సుర్మిళ్ళ వేణు అధ్యక్షతన బుధవారం నిర్వహించి వివిధ అభివృద్ధి పను లకు సంబంధించిన 73 అంశాలపై చర్చించి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ గెల్లు రజిత, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ విగ్రహం ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

మందమర్రిటౌన్, మార్చి 13: పట్టణంలోని మూడో జోన్‌లో బుధవారం పోచమ్మ ఆలయంలో విగ్రహం ప్రతిష్ఠాపన పూజలను నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మిఓదెలు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు జె రవీందర్, మేడిపల్లి సంపత్, మద్ది శంకర్, బండారి సూరిబాబు పాల్గొన్నారు.

ప్రేమికుల ఆత్మహత్య

- యువతి తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోకపోవడంతో బలవన్మరణం



సంగీత, భగవాన్(ఫైల్)

నెన్నెల/మందమర్రి రూరల్, మార్చి 13: వరుసకు బావా మరదళ్లు అయిన యువతీ, యువకులు ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఆ ఇష్టం కాస్తా ప్రేమగా మారింది. మూడేళ్లుగా ప్రేమించుకుం టున్న వారిద్దరు మూడుముళ్లతో ఒక్కటి కావాలని భావించారు. వారి పెళ్లికి పెద్దలు అడ్డు చెప్పడంతో ఇక తమ పెళ్లి జరగదని భావించి బుధవారం యువతి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలిసిన వెంటనే యువకుడు పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడు. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం చిత్తాపూర్ గ్రామానికి చెందిన తీగుళ్ల భగవాన్ (24) వ్యాన్ నడుపుకుంటూ జీవిస్తున్నాడు. మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన నాంపల్లి సంగీత (22) డిగ్రీ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటోంది. వీరి కుటుంబాల మధ్య బంధుత్వం ఉండడంతో రాకపోకలు ఉండేవి. ఈ నేపథ్యంలో భగవాన్, సంగీత ప్రేమలో పడ్డారు. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకోవాలనుకున్నారు. భగవాన్ కుటుంబ సభ్యులు ఒప్పుకు న్నా సంగీత తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోలేదు. తనకు సంబంధాలు చూస్తున్నారని ఇక తమ పెళ్లి జరగదని భగవాన్‌కు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నాని చెప్పి సంగీత ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. ఆ సమయంలో భగవాన్ వ్యాన్‌లో జిన్నింగ్ మిల్లుకు పత్తి తీసుకెళ్లి అన్‌లోడ్ చేసి తిరిగి వస్తున్నాడు. సంగీత ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకుని బెల్లంపల్లి మండలం దుగ్నపల్లి వద్ద వ్యాన్ నిలిపి అందులోనే భగవాన్ పురుగుల మందు తాగాడు. భగవాన్ ఇంటికి రాకపోవడంతో అతడి తమ్ముడు భరత్ ఫోన్ చేశాడు. భగవాన్ ఫోన్ లిఫ్ట్ చేయక పోవడంతో అనుమానం వచ్చిన భరత్ బైక్‌పై ఎదురుగా వెళ్లాడు. వ్యాన్‌లో అపస్మారక స్థితిలో భగవాన్ పడి ఉండడాన్ని గమనించి అదే వ్యాన్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాడు. పరీక్షించిన వైద్యులు భగవాన్ అప్పటికే మృతి చెందాడని చెప్పారు. ఈ విషయంపై రామకృష్ణపూర్ ఎస్సై రాజశేఖర్‌ను వివరణ కోరగా తల్లి మందలించడంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.